ప్రజాశక్తి
శనివారం 8 జూన్ 2024 8 పేజీలు





గుంటూరు పల్నాడు

ఏడాదిగా కౌలు బకాయిలు



కౌలుకోసం తుళ్లూరు సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న రైతులు (ఫైల్)

రెండేళ్లకు కలిపి ఇవ్వాలని కోరుతున్న రైతులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రాజధాని రైతులకు వార్షిక కౌలు చెల్లింపుల్లో గతేడాదిగా తీవ్ర జాప్యం జరుగుతోంది. ఏటా మే-జూన్ నెలల్లో చెల్లించాల్సిన కౌలు సొమ్ము గతేడాది వైసిపి ప్రభుత్వం చెల్లించలేదు. పలుమార్లు కోర్టులో విచారణ జరిగినా గత ప్రభుత్వం వివిధ పద్ధతుల్లో కప్పదాటు వైఖరిని ప్రదర్శించింది. రైతులకు మాత్రం సొమ్ములు రాలేదు. ఈ ఏడాది కూడా కలిపి రెండేళ్ల కౌలు ఒకే సారి చెల్లించాలని రైతులు టిడిపి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

భూములన్నీ రాజధాని నిర్మాణం నిమిత్తం సిఆర్‌డిఎకు ఇచ్చామని తమకు కౌలు ఆదాయం తప్ప మరో ఆధారం లేకపోవడం వల్ల ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని రైతులు కోర్టుకు విన్నవించినా ప్రభుత్వం సాచివేత ధోరణి అవలంభిస్తూ వచ్చింది. సిఆర్‌డిఎ అధికారులను కలుస్తున్నా సానుకూల ఫలితం లేదని రైతులు చెప్పారు. కౌలు చెల్లింపులో గత ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే ఇబ్బందికి గురిచేస్తున్నట్టు రాజధాని రైతులు ఆరోపిస్తున్నారు. గతేడాది మేలో కౌలు ఇస్తున్నట్టు ఉత్తర్వులిచ్చినా ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదు. 29 గ్రామాల పరిధిలో 22,948 మంది రైతులకు 28,128 ఎకరాల భూమికి రూ.183.17 కోట్లు కౌలు పరిహారం విడుదల చేస్తూ మే నెలలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మీ ఉత్తర్వులు జారీ చేసిన ఉత్తర్వులు కాగితాలకే పరిమితమయ్యాయి. గతేడాది జూన్ నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు రైతులు పోరాడినా ఫలితం దక్కలేదు. మార్చిలో ఎన్నికల కోడ్ రావడంతో ఇప్పట్లో ఇక సొమ్ము రాదని భావించి కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత సంప్రందించాలని తలపట్టారు.

రైతుల నుంచి 33 వేల ఎకరాల భూమిని సిఆర్‌డిఎ 2015 జనవరి నుంచి డిసెంబరు వరకు భూ సమీకరణ ద్వారా రాజధాని నిర్మాణం నిమిత్తం తీసుకుంది. 2016 నుంచి కౌలు చెల్లింపులు ప్రారంభించింది. వార్షిక కౌలు అందచేయడంలో మూడేళ్లుగా తీవ్ర జాప్యం జరుగుతోంది. 2016 నుంచి 2019 వరకు ప్రతి ఏటా ఏప్రిల్ నుంచి మే చివరిలోగా వార్షిక కౌలు సొమ్ము రైతుల ఖాతాల్లో జమయ్యేది. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత 2020 నుంచి ప్రతి ఏటా జూన్ నుంచి ఆగస్టులోగా జమ చేస్తూ వచ్చారు. ఈ ఏడాది మే నెలలోనే ఉత్తర్వులిచ్చినా ఇంత వరకు రైతుల ఖాతాల్లో వార్షిక కౌలు జమకాలేదు.

సిఆర్‌డిఎకు భూములు అప్పగించిన రైతులకు 10 ఏళ్లపాటు ఏటా 10 శాతం పెంచేలా అప్పటి టిడిపి ప్రభుత్వం రాజధాని రైతులకు కౌలు సాయం ప్రకటించింది. మెట్ట భూములకు ఎకరాకు రూ.30 వేలు, మూడు పంటలు పండే జరీబు భూముల రైతులకు ఎకరాకు రూ.50వేలు కౌలు అప్పటి టిడిపి ప్రభుత్వం నిర్ధారించింది. ఈ మొత్తంపై ప్రతిఏటా 10 శాతం సొమ్ము పెంచి రైతుల ఖాతాల్లో జమయ్యేలా గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్నా చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేస్తుంది. 2021 నుంచి ప్రతి ఏటా కోర్టులో పిటీషన్ దాఖలు చేసిన తరువాతనే రైతులకు కౌలుసాయం అందిస్తున్నారు.

గత రెండేళ్లుగా అసైన్డు రైతులకు కూడా కౌలు పరిహారం నిలిచిపోయింది. 29 గ్రామాల్లో 3 వేల మంది అసైన్డు రైతులు ఉన్నారు. వీరి భూములు కూడా రాజధానికి తీసుకున్నారు. అయితే అసైన్డు భూముల అప్పగింతలో అక్రమాలు జరిగాయని సిఐడి అధికారులు కేసులునమోదు చేయడంతో కౌలు పరిహారాన్ని పెండింగ్‌లో పెట్టారు. దీంతో 3 వేలమంది అసైన్డు రైతులకు కౌలు పరిహారం నిలిపివేశారు. మొత్తంగా భూములు ఇచ్చిన రైతులతో పాటు అసైన్డు రైతులకు కూడా త్వరలో కౌలు సొమ్ము జమవుతుందని రైతులు ఆశాభావంతో ఉన్నారు.



మేయర్ పీఠంపై టిడిపి కన్ను!

- అన్ని మున్సిపాల్టీల్లోనూ పాగాకు వ్యూహం
- పార్టీ మారే ఆలోచనలో వైసిపి కార్పొరేటర్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత రాజకీయ సమీకరణలు మారిపోతున్నాయి. ఎన్నికల్లో టిడిపి కూటమి ఘన విజయం సాధించడంతో గత ప్రభుత్వం హయాంలో పదవులు పొందిన వారిని తొలగించి తమపార్టీ నేతలకు అందలం ఎక్కించాలని టిడిపి సీనియర్ నేతలు ప్రయత్నిస్తున్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల్లో గత ఎన్నికలలో టిడిపి వారిని పోటీ చేయించకుండా ఏకపక్షంగా పదవులు పొందిన మాచర్ల, గురజాల నియోజకవర్గంలోని వైసిపి కౌన్సిలర్లుకు టిడిపి గాలం వేస్తోంది. ఇప్పట్లో వైసిపికి మంచి రోజులు రావని అందువల్ల తమ వైపునకు వచ్చేయాలని టిడిపి నాయకులు పిలుపునిస్తున్నారు.

ఇదిలా ఉండగా ఎన్నికల ముందే కొందరు వైసిపి స్థానిక సంస్థల ప్రతినిధులు టిడిపిలో చేరారు. గుంటూరు కార్పొరేషన్‌లో ఏడుగురు కార్పొరేటర్లు ఇప్పటికే టిడిపిలో చేరారు. 57 మంది కార్పొరేటర్లు ఉండగా వారిలో 9 మంది టిడిపి వారున్నారు. ఇటీవల ఏడుగురు వైసిపి కార్పొరేటర్లు టిడిపిలో చేరారు. దీంతో టిడిపి బలం 16కు పెరిగింది. మరో 10 మందిని సమీకరిస్తే మేయర్ కావటి మనోహర్ నాయుడ్ని పదవి నుంచి తొలగించాలని టిడిపి నగర నాయకులు యోచిస్తున్నారు. ఎక్స్‌అఫిషియో మెంబర్లుగా ఉన్న ఎంపి, ఎమ్మెల్యేలు టిడిపి నుంచి ఎన్నిక కావడంతో టిడిపి బలం ఇప్పటికే భారీగా పెరిగింది. మరో 10 మంది కార్పొరేటర్లు టిడిపిలోకి వస్తే మేయర్ పదవి నుంచి తప్పుకోవాల్సి ఉంటుంది. వైసిపి నుంచి టిడిపిలోకి వెళ్లేందుకు ఇష్టపడని కార్పొరేటర్లు జనసేన, బిజెపిలోకి వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు.

2లో



మాట్లాడుతున్న కత్తెర హెనీ క్రిస్టినా

నూతన ప్రభుత్వంలో అభివృద్ధి ముందుకు

రూ.100 కోట్ల వరకు రావాల్సి ఉన్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదు : జెడ్‌పి చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా

ప్రజాశక్తి-గుంటూరు

నూతన ప్రభుత్వంలో జిల్లా ప్రజాపరిషత్ ద్వారా అభివృద్ధిని ముందుకు తీసుకెళతామని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా అన్నారు. శుక్రవారం జెడ్పీ కార్యాలయంలో క్రిస్టినా, టిడిపి నాయకులు కత్తెర సురేష్‌కుమార్ కలిసి మీడియాతో మాట్లాడారు. నూతన ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తూ చరిత్రలో గొప్ప విజయాన్ని అందించిన ఓటర్లకు ధన్యవాదాలు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రాజకీయంగా, జెడ్పీ నిధుల పరంగా ఎన్నో ఇబ్బందులు

2లో

జిడిసిసిబి చైర్మన్ పదవికి రాము రాజీనామా

8లో

రాజధానిలో కంప తొలగింపు పనులు ప్రారంభం

8లో

చట్టాన్ని మీరితే క్రిమినల్ కేసులు : ఎస్‌పి

5లో



చిలువూరులో కూలీలతో మాట్లాడుతున్న డి.రమాదేవి

ఉపాధి హామీ కూలీలకు వంద రోజుల పనివ్వాలి

ప్రజాశక్తి -దుగ్గిరాల

జాతీయ ఉపాధి హామీ చట్టం లక్ష్యం 100 రోజులు పని దినాలు కల్పిం చడం, రూ.300 రూపాయలు వేతనం ఇవ్వాలని, అయితే అది సక్రమంగా అమలు జరగడం లేదని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి అన్నారు. మండలంలోని చిలువూరులో శుక్రవారం ఆమె ఉపాధి హామీ కూలీల సమస్యలను తెలుసుకున్నారు. కేంద్రం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని, బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తోందని విమర్శించారు. వ్యవసాయ పనుల రోజుల్లో రైతులు.. కూలీలు దొరకడం లేదు పనులు ఆపమంటే అధికారులు ఆపేస్తుండటం సబబు కాదన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం ఉపాధి హామీ కూలీలకు వంద రోజులు పని దినాలు కల్పిం చాలని అన్నారు. కార్య క్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బాలరాజు, కె.జైపాల్, జి.కమల, అనూష, అశోక్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



పరీక్షలు రాస్తున్న విద్యార్థులు... పర్యవేక్షిస్తున్న ప్రిన్సిపల్ రవి నాయక్

మోడల్ స్కూల్లో సీట్ల పరీక్షకు 57 మంది

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలో వి.రెడ్డిపాలెం ఎపి మోడల్ స్కూల్‌లో 7,8,9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ నిమిత్తం శుక్రవారం పరీక్ష నిర్వహించారు. ప్రిన్సిపాల్ బి.రవి నాయక్ మాట్లాడుతూ పరీక్షకు 57 మంది హాజరయ్యారని, వీరిలో 7వ తరగతికి 22 మంది, 8వ తరగతికి 13 మంది, 9వ తరగతికి 22 మంది ఉన్నారని చెప్పారు. పరీక్ష ఫలితాలను త్వరలో వెల్లడించి, సీట్ల భర్తీ చేస్తామన్నారు.



ఆటో ప్రచారం నిర్వహిస్తున్న విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ సభ్యులు

తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో

నేడు కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-పెదనందిపాడు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్)సహకారంతో, తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం పెదనందిపాడు వారి ఆధ్వర్యంలో, రేపు ఉదయం 10 గంటలకు మహిళలకు కుట్టు శిక్షణ రెండవ బ్యాచ్ ప్రారంభ కార్యక్రమం ఉంటుందని విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు తెలియజేశారు, ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, నాట్స్ పూర్వ అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి పాల్గొని ప్రారంభిస్తారని, ముఖ్య అతిథులుగా పెదనందిపాడు మాజీ ఎంపీపీలు నర్రా బాలకష్ణ, ముద్దన నగరాజకుమారి, పి ఎ ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీరరాఘవయ్య, విద్యావేత్త ముద్దన రాఘవయ్య ,అరవపల్లి కృష్ణమూర్తి పాల్గొంటారని తెలిపారు, కుట్టు శిక్షణ మూడు నెలలు పాటు కొన సాగుతుందని, శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందజేస్తారని తెలిపారు, ఆసక్తిగల మహిళలు వెంటనే తమ పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పెదనందిపాడు, నాగులపాడు, పాలపర్రు, కొమ్మూరు, వరగాని గ్రామాలలో ఆటో ప్రచారం ద్వారా కరపత్రాలు పంపిణీ చేశారు, కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల కమిటీ కో కన్వీనర్ కొత్త వెంకట శివరావు, సభ్యులు చుక్కా యానాదులు, దేవరకొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైసిపి శ్రేణుల కవ్వింపు చర్యలు : శ్రీధర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో ఓటమి నైరాశ్యంలో ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు ఇతరులను కవ్వించే చర్యలు మానుకోవాలని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని టిడిపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల ఫలితాలు విడుదలైన రోజు నుండి వైసిపి నేతలు గొడవలను ప్రోత్సహిస్తున్నారని, ఆ పార్టీ కార్యకర్తలను తమతో నిలుపుకోవాలన్న ఉద్దేశంతో ఈ వ్యవహారానికి పాల్పడటం మంచిది కాదని అన్నారు. మాచర్ల, సత్తెనపల్లి నర్సరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ, నియోజకవర్గాల్లో వైసిపి శాంతి భద్రతలకు భంగం కలిగిస్తోందన్నారు. పోలీసులు కఠినంగా వ్యవహరించి అరాచక శక్తులను అణిచివేయాలని కోరారు. టిడిపి నాయకులు, కార్యకర్తల భద్రతతో పాటు ప్రజల ప్రశాంత జీవనానికి ఆటంకం కలగకుండా పోలీసులకు తోడ్పాటు అందించాలన్నారు.

12న సిఎం చంద్రబాబు ప్రమాణస్వీకారం

తాడేపల్లిలో ఏర్పాట్లపై చర్చించిన సిఎస్,డిజిపి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



రాష్ట్ర ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు ఈనెల 12 ప్రమాణీ స్వీకారం చేస్తున్న కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోది హాజరవుతున్నందున బహిరంగ సభ కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ నిరభ్ కుమార్ ప్రసాద్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం రాత్రి తాడేపల్లి లోని పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివద్ధి శాఖ కమిషనర్ కార్యాలయంలో చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం కార్యక్రమ ఏర్పాట్లుపై టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చన్నాయుడు ,డిజిపి హరీష్ కుమార్ గుప్తా తో కలిసి ప్రాధమిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ నిరభ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ బహిరంగ సభ కార్యక్రమ ఏర్పాట్లకు సంబంధించి తాడేపల్లి లోని ఎయిమ్స్ కు వెనుక వైపు వున్న స్థలాన్ని మరియు కేసరపల్లి ఐటి పార్క్ వద్ద స్థలాన్ని(గన్నవరం ఎయిర్పోర్ట్ వద్ద) పరిశీలించినట్లు తెలిపారు. వీటిలో ఒక స్థలాన్ని బహిరంగ సభ ఏర్పాట్లకు పరిగణన లోకి తీసుకుంటామని తెలిపారు. బహిరంగ సభ ఏర్పాట్లకు అవసరమైన మౌళిక సదుపాయాల ఏర్పాట్ల పై అధికారులు వెంటనే సమాయత్తం కావాలని తెలిపారు. వర్ష సూచనను దష్టిలో పెట్టుకొని సభా వేదిక రేన్ ప్రూఫ్ తో ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల పార్కింగ్, బ్యారికేడ్ లు పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. త్రాగు నీరు, శానిటేషన్ ను, తాత్కాలిక టాయిలెట్స్ ఏర్పాటు లు చేపట్టాలన్నారు. కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసే వరకు విద్యుత్తచ్ఛక్తి అంతరాయం లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. కార్యక్రమం విజయవంతానికి డ్యూటీలు కేటాయించిన అధికారులందరు సమన్వయంతో కషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.రవి చంద్ర, జిఏడి సెక్రెటరీ సురేష్ కుమార్, సిఆర్‌డిఏ కమీషనర్ వివేక్ యాదవ్, గుంటూరు రేంజ్ ఐజి త్రిపాటి, రవాణా, రోడ్లు మరియు భవనముల శాఖ సెక్రటరీ పిఎస్ ప్రద్యుమ్న, ఏపి జెన్కో ఎండి చక్రదర్ బాబు, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి, జిల్లా ఎస్‌పి తుషార్ దూడి, పాల్గొన్నారు.

29న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-మాచర్ల

ఈ నెల 29న మాచర్ల కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు స్థానిక కోర్టు న్యాయ మూర్తి శ్రీనివాస్ కళ్యాణ్ తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో అన్ని రకాల సివిల్ కేసులు, భరణం, గృహ హింస కేసులు, బ్యాంక్ కేసులు, రాజీ చేయదగిన క్రిమినల్ కేసులు, ముం దస్తు రాజీ చేసుకోవాల్సిన కేసులలో కక్షిదారులు సామరస్య పూర్వకంగా రాజీ చేసి పరిష్కరించ నున్నట్లు చెప్పారు. తమాచర్ల కోర్టుల పరిధిలోని కక్షి దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని తమ వివాదాలను శాంతి యుతంగా రాజీ చేసు కోవాలని సూచించారు.

ప్రజారంజక పాలన అందించండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నారా చంద్రబాబు నాయుడుకు విసికె పార్టీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి, చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి వంజా ముత్తయ్య శుక్రవారం నాడు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎన్‌ఆర్‌టి సెంటర్‌లోని ఆయన కార్యా లయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ప్రజా రం జక పాలనను అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఎన్ని కల్లో విజయం సాధించిన పవన్ కళ్యాణ్, లావు శ్రీకృష్ణదేవరా యలుకి, ప్రత్తిపాటి పుల్లారావుకి అభినందనలు తెలిపారు.

'మాట నిలబెట్టుకున్నావు మధుబాబు'

ప్రజాశక్తి - విజయపురిసౌత్



'మాచర్ల నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిని గెలిపించుకొని.. మీ వద్దకు వస్తా అని చెప్పావు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నావు చిరుమామిళ్ల మధుబాబు' అని టిడిపి అధినేత చంద్ర బాబునాయుడు తనను ప్రశంసించారని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు చెప్పారు. బుధవారం రాత్రి కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మ రెడ్డి, మధుబాబులు మర్యాదపూర్వకంగా చంద్రబాబు నాయుడును ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. ఈ సందర్భంగా శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ, వారి మధ్య జరిగిన ఆసక్తికరమైన సంభాషణ చోటు చేసుకున్నట్లు ఆయన గుర్తుచేసుకున్నారు. కూటమి తరఫున జూలకంటి బ్రహ్మారెడ్డిని మాచర్ల నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలనుకున్న సమ యంలో తన అభిప్రాయం కూడా చంద్రబాబు అడిగారని చెప్పారు. నియోజకవర్గంలో జూలకంటిని గెలిపించుకొని చంద్రబాబును కలుస్తానని చెప్పానని, ఆవిధంగానే జరిగిందని అన్నారు. కాగా, మాచర్ల నియోజకవర్గంలోని తన సామాజిక తరగతిని ఏకతాటిపైకి తీసుకొచ్చి జూలకంటికి పల్నాడు జిల్లాలోనే అత్యధిక మెజార్టీ సాధించడంలో చిరుమా మిళ్ల మధు బాబు సఫలీకతులయ్యారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ నుంచే జూలకంటి వెన్నంటే ఉండి ప్రచార , పోలింగ్ సమయంలో తన సామాజిక తరగతికి చెందిన గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించి, బ్రహ్మారెడ్డికి ఓట్లు పోల య్యేలా చేశారు.

మేయర్ పీఠంపై టిడిపి కన్ను!

(మొదటి పేజీ తరువాయి)

అయితే గతంలో మేయర్ కావటితో పాటు పలువురు కార్పొరేటర్లు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడంతో వీరిని జనసేనలోకి చేర్చుకుందుకు పవన్ కల్యాణ్ సిద్ధంగా లేరని చెబుతున్నారు. మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మేయర్ వ్యవహార శైలిపై కన్నా గ్రూపులో చర్చ జరుగుతోంది.

మరో వైపు 10 మంది కార్పొరేటర్లు వైసిపి నుంచి టిడిపిలోకి బేషరతుగా వస్తే తీసుకుంటామని, కార్పొరేషన్‌లో మేయర్ పీఠం మాత్రం టిడిపికి దక్కాలని ఆ పార్టీ నాయకులు పట్టుదలతో ఉన్నారు. ఈ మేరకు కార్పొరేషన్ కైవసం చేసుకునేందుకు టిడిపి నాయకులు వ్యూహరచన చేస్తున్నారు. తెనాలి, చిలకలూరిపేట, సత్తెనపల్లి, మాచర్ల, గురజాల, వినుకొండ, పిడుగురాళ్ల మున్సిపాల్టీలపై టిడిపి దృష్టి సారించింది. అవకాశం ఉన్న ప్రతి మున్సిపాల్టీలో పాగావేయాలని టిడిపి నాయకులు యోచిస్తున్నారు. తమకు ఉన్న బలంలో పాటు వైసిపి నుంచి వివాదరహిత కౌన్సిలర్లను టిడిపిలోకి చేర్చించుకుని ఆయా మున్సిపాల్టీల చైర్మన్ పీఠాలను కైవసం చేసుకోవాలని ఆ పార్టీ నాయకులు యోచిస్తున్నారు.

నూతన ప్రభుత్వంలో అభివృద్ధి ముందుకు

(మొదటి పేజీ తరువాయి)

ఎదుర్కొన్నామని చెప్పారు. జెడ్పీకి దాదాపు రూ.70 నుండి రూ.100 కోట్లు నిధులు రావాల్సి ఉందని, వాటికోసం సిఎంను అనేకసార్లు కలిసి లేఖలు ఇచ్చామని, అవన్నీ ఎక్కడికి వెళ్లాయో తెలియదని, సమస్య మాత్రం పరిష్కారం కాలేదని అన్నారు. సీనరేజ్, ఆర్థిక సంఘం నిధులు, మైన్స్ వాటా జెడ్పీకి రావాల్సి ఉందని తెలిపారు. పెండింగ్ నిధులను అడగటానికి గత 15 నెలలుగా అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నిస్తునా జగన్మోహన్‌రెడ్డి నుండి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదన్నారు. 30 నెలలుగా చైర్మన్‌కు కారుకూడా ఇవ్వలేదన్నారు. 12 ఏళ్లుగా వైసిపిలో పనిచేస్తూ అనేక అవమానాలు, బాధలు పడ్డామని, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలను ఇన్‌ఛార్జులుగా నియమించి వాడుకొని వదిలేశారని, ఐప్యాక్ నివేదికల పేరుతో తొలగిస్తారని ఆరోపణలు చేశారు. సీటు ఇస్తామంటూ రెండుసార్లు మోసం చేశారన్నారు. తాడికొండ సీటు ఇస్తామని ఇన్‌ఛార్జిగా నియమించి, తమకు చెప్పకుండానే మార్చేశారన్నారు. జగన్ పక్కన ఉన్న మూక వైసిపిని నాశనం చేసిందన్నారు. ఈ క్రమంలోనే ఈ పార్టీలో తమకు గౌరవం లేదని నిర్ణయించుకొని టిడిపిలో చేరినట్లు చెప్పారు. రాబోయో రోజుల్లో జెడ్పీటీసీలు అందరికీ న్యాయం జరుగుతుందని, జెడ్పీ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. చంద్రబాబు నాయుడు తమకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారని, ఆయన్ను త్వరలోనే కలిసి జెడ్పీ సమస్యలను వివరిస్తామని అన్నారు. సమావేశంలో పలువురు జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్త హత్య కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండలంలోని చిలువూరుకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మహమ్మద్ ఖాసిం హత్యకు పాల్పడ్డ తుమ్మపూడికి చెందిన నలుగురు నిందితులను శుక్ర వారం అరెస్టు చేసినట్లు దుగ్గిరాల ఎస్ఐ బి.మహేంద్ర తెలిపారు. జూపూడి హర్ష వర్ధన్, పోపూరి హృదయరాజు, బోడపాటి కమల తేజ, పల్లం రవీంద్రబాబులను తెనాలి కోర్టుకు హాజరుపరచగా, 14 రోజులు రిమాండ్ విధించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

మండలంలోని చిలువూరుకి చెందిన తెలుగుదేశం పార్టీ అభిమాని మహమ్మద్ ఖాసింను హత్య చేసిన నిందితులను కఠి నంగా శిక్షించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాస్ కోరారు. మంగళవారం తుమ్మపూడిలో వైసిపి కార్య కర్తల దాడిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణించిన ఖాసిం (24) అంత్యక్రియలు శుక్రవారం ఆయన స్వగ్రా మం చిలువూరులో నిర్వహించారు. టిడిపి నాయకులు తోటకూర సీతారామయ్య, నర్ర శ్రీనివాసరావు షేక్ నిజాముద్దీన్ షేక్ జలాలుద్దీన్, ఏళ్ల జయలక్ష్మి తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పరి పాల నలో ప్రతిపక్ష నాయకులు ,రాజధాని రైతులు, ప్రభుత్వ ఉద్యోగులు , టిడిపి కార్య కర్తలు అనేకమంది చంపబడ్డా రని ఆరో పించారు. దుగ్గిరాల మండలంలో వైసిపి కార్యకర్తలు, నాయకులు అరాచకా లకు పాల్పడుతూ పలువురు చనిపోవ డానికి కారణమయ్యారని ఆరోపించారు. భవిష్య త్తులో ఇటువంటి నేరాలు జరగకుండా చూడాలని పోలీసులను కోరారు. మృతి చెందిన టిడిపి కార్యకర్త కుటుంబాన్ని ప్రభుత్వం, టిడిపి ఎమ్మెల్యే నారా లోకేష్ తమ బాధ్యతగా ఆదుకుంటామని చెప్పా రని అన్నారు.



మహమ్మద్ ఖాసిం భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

మండల టిడిపి అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత మాట్లాడుతూప్రశాంతంగా ఉండే దుగ్గిరాల మండలంలో గత ఐదేళ్లుగా అరాచకం సృష్టిస్తున్నారని, ఇకపై నారా లోకేష్ నియోజకవర్గంలో అరాచకాలు సృష్టిం చొద్దని, క్రమశిక్షణగా మెలగాలని అన్నారు.

కుటుంబానికి ఆధారం పోయింది..

కుమారుడి మృతదేహాన్ని పోస్టు మార్టం అనంతరం ఇంటికి తీసుకురావ డంతో తల్లి మెహర్ ఉన్నిసా, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. మూడేళ్ల క్రితం అతని తండ్రి షేక్ మునాఫ్ చనిపోయారు, చెల్లెళ్ల పెళ్లికి చేసిన అప్పు ఇంకా తీరలేదు. కుటుంబానికి ఆధారంగా ఉన్న ఒక్కగానొక్క కొడుకు చనిపోయాడు. అతనికి పెళ్లి చేసి వరుడిగా చూడాల నుకుంటే,హత్యకు గురయ్యాడు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని గేదే మృతి

ప్రజాశక్తి - నూజెండ్ల



మండలంలోని టి అన్నవరం గ్రామానికి చెందిన మాచి పల్లి సుబ్బారావుకు చెందిన పాడి గేదె శుక్ర వారం గుర్తు తెలియని వాహ నం ఢీకొని మతి చెందింది. ఉదయం మేతకు బయలుదేరిన గేదెను గుర్తు తెలియని వాహనం గ్రామ సమీ పంలో ఉన్న అడ్డ రోడ్డు నందు ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో పాడి గేదె అక్కడికక్కడే మతి చెందింది. చనిపోయిన పాడి గేద విలువ సుమారు రూ.70,000 ఉంటుందని యజమాని తెలిపాడు.



ఆలయాన్ని సందర్శించిన మహిళా నేతలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :నంబూరులోని దశావతారాల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని శుక్రవారం సాయంత్రం నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి, పెమ్మసాని రత్న చంద్రశేఖర్ తదితరులు సందర్శించారు. ఆలయంలో పూజలునిర్వహించారు. ఎన్నికల్లో టిడిపి గెలిచినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ పూజలు చేశారు. ఆలయ నిర్వహాకులు, పండితులు వారికి వేద ఆశీర్వచనం చేశారు. టిడిపికి చెందిన పలువురు మహిళా నేతలు పాల్గొన్నారు.

సరైన ఆహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :మానసిక శారీరక ఆరోగ్యం బాగు ఉండాలంటే సరైన ఆహారం తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి నాట్కో లో ఆహారం ఆరోగ్యం పై వివిధ విభాగాల వైద్యులతో డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మకాలజీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆహార నియమాలను పాటించకపోతే మందులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఏర్పడుతోందని ఆయన అన్నారు. అధిక బరువు, షుగర్, హై బీపీ, గుండె జబ్బులు రావడానికి కారణం ఆహారపు అలవట్లేనాని అన్నారు. దేశంలో ప్రతి నలుగురికి ఒకరికి మధుమేహం వస్తోందన్నారు.

చిర్రావూరులో పూరిల్లు దగ్ధం

బాధితుడికి రుణం మంజూరు చేసి ఆదుకోండి

సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరులో గురువారం అర్ధరాత్రి షాక్ సర్క్యూట్ కారణంగా గ్రామానికి చెందిన ఎడ్లపల్లి సాంబయ్య అనే పేద రైతు పూరిల్లు పూర్తిగా కాలిపోయింది. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు వెంటనే మేల్కొని బయటికి పరుగులు తీశారు. ఇంటిలోని వస్తువులన్నీ బుగ్గిపాల య్యాయి. సుమారు మూడు లక్షల రూపాయల ఆస్తి నష్టం సంభవించింది. అగ్ని ప్రమాదం విషయం తెలుసు కున్న సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి శుక్ర వారం గ్రామంలోని సిపిఎం నాయ కులతో కలిసి, ప్రమాద బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ అనుకోకుండా విద్యుత్ ప్రమాదం జరిగి, నష్టపోయిన బాధితుడు సాంబయ్యను ఆదుకునేం దుకు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించాలని అన్నారు. కట్టుబట్టలతో మిగిలిన కుటుంబ సభ్యులను ఆదుకోవాలన్నారు. అంతేకాకుండా నూతనంగా గహం నిర్మాణం చేసుకునేందుకు గృహ నిర్మాణ పథకం కింద మూడు లక్షల రూపాయలు రుణాన్ని మంజూరు చేయా





లన్నారు. కార్యక్రమంలో సిపిఎం చిర్రావూరు గ్రామ శాఖ కార్యదర్శి మేడూరు పాములు, సిపిఎం సీనియర్ నాయకులు బొప్పన గోపాలరావు, పల్లపాటి సుబ్బా రావు, మేడూరి ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

టిడిపి ఆర్థిక సహాయం అందజేత

ఎంటిఎంసీ పరిధిలోని చిర్రావూరులో గురువారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా ఇల్లు కాలిపోయిన బాధితుడు యడ్లపల్లి సాంబయ్యకు తెలుగుదేశం చిర్రావూరు గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీని వాసరావు ఆర్థికసాయం చేశారు. బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం, 25 కేజీల బియ్యాన్ని అందజేశారు.

వాగులో మునిగి విద్యార్థి మృతి

ప్రజాశక్తి - వినుకొండ


మృతుడు మంత్రునాయక్ (ఫైల్)

కొద్దిరోజుల్లో బడికెళ్లి పదో తరగతి చదవాల్సిన కుమారుడు మృత్యువాత పడడంతో బొల్లాపల్లి మండలం చక్రాయపాలెంలో విషాదం చోటుచేసుకుంది. 10 మంది బాలలు ఈతకెళ్లగా వారిలో బాణావతు కొండా నాయక్ కుమారుడు బాణావతు మంత్రు నాయక్ (14) మృతి చెందాడు. గ్రామానికి చెందిన బాలలు ఊరు చివరున్న వాగులో ఈతకొట్టేందుకు వెళ్లారు. మంత్రుల నాయక్ ఈదుతున్న క్రమంలో లోతుకు వెళ్లి మునకలు వేస్తూ కేకలు వేయడంతో మిగిలిన పిల్లలందరూ భయంతో ఒడ్డుకు వచ్చారు. మత్రునాయక్ అప్పటికే నీటిలో మునిగిపోయాడు. విషయాన్ని తల్లిదండ్రులకు తెలవగా గ్రామానికి చెందిన ఈతగాళ్లు కూడా వచ్చి వాగులో గాలించారు. కొద్దిసేపటికి మృతదేహం కనిపించింది. మృతుని కుటుంబీకులు గుండెలవిసేలా విలపించారు.

ఎన్నికల బెట్టింగ్ పెట్టిన ఉపసర్పంచ్ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ :

ఎన్నికల బెట్టింగ్‌లో డబ్బులు పోయాయనే కారణంగా ఉపసర్పంచ్ ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ మల్లేశ్వరరావు ఇటీవల ఎన్నికల్లో వైసిపి గెలుస్తుందని బెట్టింగ్ పెట్టాడు. అయితే వైసిపి ఎన్నికల్లో ఓడిపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన మల్లేశ్వరరావు గురువారం రాత్రి గుంటూరు శివారు ప్రాంతానికి వచ్చాడు. తన కుటుంబీకులకు ఫోన్ చేసి అందరూ జాగ్రత్తగా ఉండాలని, తానింక చనిపోతున్నానని చెప్పాడు. అలా మాట్లాడుతున్నావేమిటని వారు కంగారుగా ప్రశ్నించగా పురుగుగు మందు తాగినట్లు చెప్పాడు. వెంటనే వారు మల్లేశ్వరావు వద్దకెళ్లి గుంటూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా మల్లేశ్వరరావు తాను బెట్టింగ్ పెట్టడంతోపాటు ఇతరులు సైతం తమ బెట్టింగ్ డబ్బును మధ్యవర్తిగా మల్లేశ్వరరావు వద్ద ఉంచారని తెలిసింది. మొత్తంగా రూ.20 లక్షలకుపైగానే మల్లేశ్వరరావు బెట్టింగ్ ద్వారా నష్టపోయినట్లు సమాచారం.

ఇరు పార్టీల్లోనూ క్రాస్ ఓటింగ్

ప్రజాశక్తి - వినుకొండ

ఇటీవల ఎన్నికల్లో నియోజకవర్గంలో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు తెలుస్తోంది. ఐదు మండలాల్లో 299 పోలింగ్ కేంద్రాల్లో పోలైన ఓట్లు పరిశీలిస్తే.. కూటమి తరుపున టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులుకు 131438 ఓట్లు, నరసరావుపేట టిడిపి ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలుకు 123856 ఓట్లు పోలయ్యాయి. కృష్ణ దేవరాయలు కంటే జీవీ ఆంజనేయులుకు 7582 ఓట్లు అధికంగా పోలయ్యాయి. వైసిపి ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్‌కు 105689 ఓట్లు పోలవ్వగా, ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడుకు 101171 ఓట్లు పోలయ్యాయి. బ్రహ్మనాయుడు కంటే అనిల్ కుమార్‌కు 4518 ఓట్లు అధికంగా వచ్చాయి. రెండు పార్టీల్లో క్రాస్ ఓటింగ్ వల్ల ఒక పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థికి అధికంగా ఓట్లు వస్తే మరో పార్టీలో ఎంపీ అభ్యర్థికి అధిక ఓట్లు వచ్చాయి.



ఆక్రమణలతో బలహీనమవుతున్న కరకట్ట

ప్రజాశక్తి - చిలకలూరిపేట


కట్ట తవ్వకానికి గురైన ప్రదేశంలో మాజీ కౌన్సిలర్లు, స్థానికులు

ఓగేరు వాగుకు ఇరు వైపులా ఉన్న కరకట్ట ఆక్రమణలకు, నీటి ఉధృతి వల్ల కోతలకు గురవుతోంది. పేదల వాడలకు వరద ముంపును తప్పించేందుకు ఈ కరకట్ట 18 మీటర్ల వెడల్పుతో ఒంగోలు బ్రిడ్జి వద్ద నుంచి పెదనందిపాడు వరకు 32 కిలోమీటర్ల పొడవుతో 2009-10లో అప్పటి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ చొరవతో నిర్మితమైంది. ఇందుకోసం రూ.30 కోట్ల వరకూ ఖర్చు చేసి భారీ వరదనూ తట్టుకునేలా కరకట్టను వేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతమే కాకుండా పెదనందిపాడు వైపుకూడా ముంపు సమస్య రాలేదు. అయితే నిర్వహణ, మరమ్మతుల లేమి, పర్యవేక్షణ లోపం కారణంగా కరకట్ట బలహీనమవుతోంది. డ్రెయినేజీ, వాగులు శాఖకు సంబంధించిన అధికారులు చీరాలలో ఉంటున్న కారణంగా కరకట్టను పట్టించుకునే వారే కరువయ్యారు. దీంతో కొందరు ఈ కట్టను ఆక్రమించి ఇళ్లు నిర్మించుకోగా మరికొంత కట్ట కోతలకు గురవుతూ నానాటికీ బలహీనమవుతోంది. 25, 26, 27 వార్డులకు చెందిన కొందరు కరకట్టను ఆక్రమించడంతోపాటు అక్రమంగా సర్వే నంబర్లు పుట్టించి తాకట్టు పెట్టుకోవడం,

సత్వరం చర్యలు చేపట్టకుంటే ముంపు ముప్పు

ఆ స్థలంలో కళ్యాణ మండపాలు నిర్మాణమూ చేపట్టారు.అయినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు, మాజీ కౌన్సిలర్లు విమర్శిస్తున్నారు. కరకట్ట ప్రాంతాన్ని వారు శుక్రవారం పరిశీలించారు. ఇటీవల కాలంలో 27వ వార్డులో గోశాల వద్ద సుమారు 10 సెంట్ల కరకట్టను ఆక్రమించి సుమారు 50 ట్రక్కుల మట్టిని తవ్వారని ఆందోళన వ్యక్తం చేశారు. కరకట్ట పరిరక్షణకు అధికారులు సత్వరం పూనుకోకుంటే రానున్న వర్షాకాలంలో ముంపు సమస్య ఏర్పడుతుందని అన్నారు. మరోవైపు లిఫ్ట్ ఇరిగేషన్లకు సంబంధించిన రక్షణ గోడలు దెబ్బతి న్నాయని, యంత్రాలు, పైపులు సైతం కొట్టుకుపోతున్నాయని, అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలని కోరారు.

20 ప్యాకెట్ల పత్తి విత్తనాలు సీజ్


ప్రజాశక్తి - అచ్చంపేట

సరైన ధ్రువపత్రాలు లేని పత్తి విత్తనాలను మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు సీజ్ చేశారు. మండలంలోని వేల్పూరు పంచాయతి నాలుగు రోడ్ల కూడలి నందు గల విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం తనిఖీ చేశారు. ప్రకతి వ్యవసాయ కేంద్రం దుకాణంలో అనుమతి పత్రాలు లేని 20 ప్యాకెట్ల ప్రత్తి విత్తనాలు సీజ్ చేశారు. వీటి విలువ రూ.17,280 ఉంటుందని తెలిపారు. షాపుపై 6ఎ కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అన్ని షాపుల్లో తనిఖీలు నిర్వహిస్తున్నామని, స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేసుకోవాలని, ధరల నిల్వ పట్టిక ప్రతిరోజూ అప్డేట్ చేసుకోవాలని సూచించారు. విత్తనాలు కొన్న ప్రతి రైతుకు బిల్లులను తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. అనుమతి పత్రాలు ఉండాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవ హరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


ప్రజాశక్తి - పెదకూరపాడు : మండలంలోని 75 త్యాళ్ళురు, మండల కేంద్రమైన పెదకూరపాడులోని విత్తన దుకాణాలను క్రోసూరు, పెదకూరపాడు మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.శాంతి తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఎంఆర్‌పికి మించి అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తాము కొన్న విత్తన ప్యాకెట్లను పంట కాలం పూర్తయ్యే వరకూ దాచుకోవాలని సూచించారు. అధికృత డీలర్ వద్దే విత్తనాలు కొనాలన్నారు.

నూతన ఎమ్మెల్యేలకు శుభాకాంక్షల వెల్లువ





ప్రజాశక్తి - వినుకొండ

ఎమ్మెల్యేగా ఎన్నికైన జీవి ఆంజనేయులు ఇంటి వద్ద శుక్రవారం కూటమి పార్టీల శ్రేణులు, అభిమానులతో కోలాహలం నెలకొంది. జీవీ ఆంజనేయులును కలిసి శుభాకాంక్షలు చెప్పేందుకు నియోజకవర్గంలోని ఐదు మండలాలతో పాటు వినుకొండ పట్టణానికి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివస్తున్నారు. దీంతో కొత్తపేటలోని జీవీ నివాసం వద్ద మూడ్రోజులుగా పండుగ వాతావరణం నెలకొంది. వారందరికీ జీవీ ఆంజనేయులు అభివాదం చేస్తూ ప్రజలకు తానెంతో రుణపడి ఉన్నానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని చెప్పారు. వినుకొండ పట్టణానికి శాశ్వత తాగునీటి పరిష్కారం తోపాటు, నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తామని, పల్నాడు ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన వరికపూడిసెల ప్రాజెక్టును అనతికాలంలోనే పూర్తి చేస్తామని హామీనిచ్చారు. సమస్యల పరిష్కారానికి, గ్రామాల్లో మౌలిక వస్తువుల కల్పనకు చేపట్టే అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలని కోరారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికైన కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం సత్తెనపల్లికి రాగా కూటమి పార్టీల శ్రేణులు గజమాలతో ఘనస్వాగతం పలికారు. మండలంలోని నందిగామ అడ్డరోడ్డు నుండి సత్తెనపల్లిలోని రఘురాం నగర్ టిడిపి కార్యాలయం వరకు ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం టిడిపి ప్రజావేదికలో టిడిపి శ్రేణులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను లక్ష్మీనారాయణ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలపడంతోపాటు సత్కరించారు.



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్రాభివృద్ధి టిడిపి ద్వారానే సాధ్యమని, కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిస్తామని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మండల కేంద్రమైన రొంపిచర్లలో శుక్రవారం పర్యటించిన ఆయనకు టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 20 ఏళ్ల తర్వాత టిడిపి జెండా ఎగరటం సంతోషంగా ఉందన్నారు. ఈ నియోజకవర్గ చరిత్రలో తొలిసారిగా బిసి సామాజిక తరగతికి చెందిన తనను ఎన్నుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. తన విజయానికి కృ చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యేతోపాటు టిడిపి నాయకులు కపిలవాయి విజయ్ కుమార్, వేల్పుల సింహాద్రి యాదవ్‌ను నాయకులు సత్కరించారు. టిడిపి మండల అధ్యక్షుడు పులుకూరి జగ్గయ్య, కార్యదర్శి పల్లెల నాగిరెడ్డి, నాయకుల పచ్చవ కోటేశ్వరరావు, నెల్లూరి పాపారావు, పొనుగోటి వెంకటేశ్వర్లు, కల్లి మల్లారెడ్డి, డి.సాంబశివరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ చదలవాడ అరవిందబాబును పలువురు ప్రభుత్వ అధికారులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వీరిలోపల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ రాజు, నరసరావుపేట డీఎస్పీ సుధాకర్, డిఆర్‌ఒ వినాయకం, ఆర్డీవో సరోజినీ, నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రరెడ్డి, నరసరావుపేట పట్టణ, రూరల్ పోలీస్ అధికారులు ఉన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

ఎమ్మెల్యేగా ఎన్నికైన జూలకంటి బ్రహ్మానందరెడ్డిని మాచర్ల నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం నాయకులు శుక్రవారం గుంటూరులోని ఆయన నివాసంలో కలిసి సత్కరించారు. సంఘ నాయకులు కంభంపాటి అనిల్‌కుమార్ మాట్లాడుతూ మాచర్ల అభివృద్ధికి ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి చేసే కృషిలో తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఎమ్మెల్యే బ్రహారెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు తాను పూర్తి అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో రామక్రిష్ణ, కట్టమూరి శివ, విజయ్, శేఖర్, సత్యం, రవితేజ, అంజి పాల్గొన్నారు.




ప్రజాశక్తి
గుంటూరు
5
శనివారం 8 జూన్ 2024

మళ్లీ తాడేపల్లి మున్సిపాలిటీగా మారేనా?

ప్రజాశక్తి-తాడేపల్లి

కృష్ణనగర్ గ్రామ పంచాయతీని కలిపి పదేళ్ల క్రితం తాడేపల్లి మున్సిపాలిటీగా చేశారు. 23 వార్డులుగా విభజించారు. ప్రథమ మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి గెలుపొందింది. వారి పదవీ కాలం అయిపోయినా మరలా ఎన్నికలు జరపలేదు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం మారి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆరు సంవత్సరాల క్రితం మంగళగిరి తాడేపల్లిని కలిపి తాడేపల్లి మంగళగిరి కార్పొరేషన్‌గా రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అప్పటి నుంచి ఎంటిఎంసి కార్పొరేషన్‌గానే కొనసాగుతుంది. కార్పొరేషన్‌లోని కొన్ని గ్రామాలు సిఆర్‌డిఎ పరిధిలో ఉండటం, మరికొన్ని గ్రామపంచాయతీలు తమను కార్పొరేషన్ కలపొద్దని తీర్మానించడంతో హైకోర్టులో ఈ విషయం పెండింగ్‌లో ఉంది. అప్పటి నుంచి ఎన్నికలు జరపలేదు. తాము అధికారంలోకి వస్తే మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌లో కలిపిన గ్రామాలను గ్రామ పంచాయతీలుగానే ఉంచుతామని అప్పట్లో టిడిపి హామీనిచ్చింది. ప్రస్తుతం ప్రభుత్వం మారింది. టిడిపి అధికారంలోకి వచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం కార్పొరేషన్‌లో కలిసిన గ్రామ పంచాయతీలను గ్రామ పంచాయతీలుగానే ఉంచుతారా, గతంలో మాదిరి మంగళగిరి, తాడేపల్లి వేర్వేరు మున్సిపాలిటీలుగా ఉంటాయా, ఒకసారి ప్రభుత్వం గెజిట్ నోటిపికేషన్ ఇచ్చిన తరువాత విడగొట్టడం సాధ్యవమేనా అని పట్టణ వాసుల్లో ప్రశ్న తలెత్తుతుంది. ప్రజలు మాత్రం తాడేపల్లి మంగళగిరి విడివిడిగా మున్సిపాలిటీలు ఉంటేనే బాగుంటుందని భావిస్తున్నారు. అధికారుల వద్ద తమ పనులు త్వరితగతిన చక్కబెట్టుకోవడానికి వీలుంటుందని భావిస్తున్నారు.



పంటకాల్వను పరిశీలించిన కమిషనర్, చైర్‌పర్సన్

ప్రజాశక్తి-తెనాలి

ఖరీఫ్ సీజన్ ప్రారంభమౌతున్న నేపథ్యంలో పట్టణంలోంచి ప్రవహించే పంట కాలువల పరిస్థితిని కమిషనర్ బి.శేషన్న, చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పరిశీలించారు. స్థానిక విఎస్సార్ కళాశాల పక్కనుంచి ఐతానగర్ కు వెళ్ళే పంటకాలువలో నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న తూటికాడ, గుర్రపుడెక్కను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు ఈదర పూర్ణచంద్ వచ్చి కాలువల పరిస్థితిని కమిషనర్‌కు, అధికారులకు వివరించారు. నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగించాల్సిందిగా ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంహెచ్‌వో డాక్టర్ కె.హెలెన్ నిర్మల, వైస్ చైర్మన్ అత్తోట నాగవేణి, డిఈ కె.నాగభూషణం, ఎఇ ఫణీంద్ర, శానిటరి ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు.




ఐతానగర్ వద్ద పంట కాల్వను పరిశీలిస్తున్న అధికారులు



లోకేష్‌ను కలిసిన రైతు నాయకులు

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలిచిన నారా లోకేష్‌ను రైతు నాయకులు అక్కినేని సుబ్రమణ్యం శుక్రవారం అమరావతి కరకట్టపై గల ఆయన నివాసంలో కలిశారు. తాడేపల్లికి చెందిన మేకా శ్రీధర్‌రెడ్డి లోకేష్‌ను కలిసి అభినందనలు తెలిపారు. అందరం కలిసి పని చేద్దామని ఈ సందర్భంగా లోకేష్ వారికి చెప్పారు.



మనోహర్‌ను కలిసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు

ప్రజాశక్తి-తెనాలి

సార్వత్రిక ఎన్నికల్లో పత్తిపాడు నుంచి కూటమి అభ్యర్థిగా గెలుపొందిన బి.రామాంజనేయులు శుక్రవారం తెనాలి వచ్చారు. స్థానిక బోస్‌రోడ్డులోని జనసేన కార్యాలయంలో ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌ను కలిశారు. ఎన్నికల్లో భారీ విజయం సాధించిన ఇరువురూ తొలిసారిగా ఎమ్మెల్యేల హెూదాలో కలిసిన నేపథ్యంలో పరస్పరం అభినందించుకున్నారు. కొద్దిసేపు వారు ఎన్నికల తీరు గురించి చర్చించుకున్నారు. ఈనెల 12న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లు తదితర అంశాలు వారి మధ్య చర్చకు వచ్చినట్లు తెలిసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన రామాంజనేయులు గతంలో జిల్లా కలెక్టర్‌గా కూడా పనిచేసిన సంగతి తెలిసిందే.

చట్టాన్ని మీరితే క్రిమినల్ కేసులు : ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి



మంగళగిరిలో బందోబస్తు విధుల్లో పోలీసులు

శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడొద్దని, చట్టాన్ని అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్‌పి తుషార్ దూడి ఆదేశించారు. పోలీసు అధికారులతో శుక్రవారం సమావేశ మైన ఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అధికారులు ఆటోలు, ఇతర వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. ముఖ్యమైన ప్రాంతాల్లో స్పెషల్ పార్టీ పోలీసు లతో పెట్రోలింగ్ నిర్వహించాలని, చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చెప్పారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లోని పోలీస్ పికెట్లను తనిఖీ చేయాలని, అయా ప్రాంతాల్లో ఏమైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంట నేపై అధికారులకు సమాచారం అందించేలా సి బ్బందిని అప్రమత్తంగా ఉంచాలని సూచించారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

ప్రజాశక్తి-తెనాలి

శాసనసభ్యులుగా గెలుపొందిన నాదెండ్ల మనోహర్‌ను రవాణా శాఖ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్టీవో కె.ప్రసాద్ సారథ్యంలో జనసేన పార్టీ కార్యాల యంలో మనోహర్‌ను కలిసిన అధికారులు ఆయనను పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా మనోహర్ పాలనా పరమైన విధానాలపై వారికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంవిఐ టి.రాఘవరావు, ఏఎంవిఐ మధుసూధనరావు, సిబ్బంది ఉన్నారు.



మనోహర్‌తో ఆర్టీవో ప్రసాద్, ఎంవిఐ రాఘవరావు

వెయ్యిమందికి అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాష్ట్రంలో టీడీపీ కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం సాయంత్రం కురగల్లులో టీడీపీ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కడియం గోపాల్ కృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి బాణాసంచా కాలుస్తూ, విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. అనంతరం వెయ్యి మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గోపాల్ యాదవ్, కట్టేపోగు బసవరావు, మీసాల నాగరాజు, రావూరి సుధీర్, పిన్ని బోయిన నరేంద్ర, ఆర్థల రామరాజు, తోట అప్పారావు, తోట పవన్, కడియం రామచంద్రయ్య, కడియం గోపాల రావు, తదితరులు పాల్గొన్నారు.





మనోహర్ తో మాట్లాడుతున్న రైతు సంఘాల నాయకులు సాంబిరెడ్డి తదితరులు

ఎమ్మెల్యే మనోహర్‌ను కలిసిన దుగ్గిరాల పసుపు రైతులు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదంలో పంటను నష్టపోయిన పసుపు రైతులు శుక్రవారం తెనాలి నియోజకవర్గ శాసన సభ్యులు నాదెండ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆరుగాలం శ్రమించి పండించిన కోట్ల రూపాయల పంటను నిల్వచేసుకున్నామని, అగ్నిప్రమాదం రూపంలో పంటమొత్తం బూడిదపాలయ్యిందని తమ ఆవేదన వ్యక్తం చేసుకున్నారు. నష్టపోయిన పసుపు రైతులను ఆదుకోవాలని మనోహర్ కు విన్నవించుకున్నారు. ఎం సాంబిరెడ్డి వి వెంకట్రామయ్య, కె రామస్వామి, గద్దె శ్రీహరి, పేర్ని రవి భాస్కర రెడ్డి, నాగ సుజాత, నాగేశ్వరరెడ్డి, చిన రామిరెడ్డి, నాగేశ్వరరావు మనోహర్ ను కలిసినవారిలో ఉన్నారు.



మాట్లాడుతున్న మనోహర్

మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

ప్రజాశక్తి-తెనాలి

మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ శుక్రవారం సమావేశమయ్యారు. కమిషనర్ బి.శేషన్న ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో కొద్దిసేపు మనోహర్ మాట్లాడారు. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారుల వివరాలను కమిషనర్ ద్వారా మనోహర్ తెలుసుకున్నారు. మరో వారం రోజుల్లో మున్సిపల్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం ఉంటుందని, పూర్తి సమాచారంతో అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించినట్లు సమాచారం. ఎమ్మెల్యేను కలిసిన వారిలో డిఈలు కె.నాగభూషణం, ఆర్ సుబ్బారావు, శ్రీనివాసరావు, ఎంహెచ్‌ఓ డాక్టర్ కె.హెలెన్ నిర్మల, రెవెన్యూ అధికారి సోమశేఖరయాదవ్, అసిస్టెంట్ కమిషనర్ అనూష, మెప్మా సిఎంఎంఓలు మాధవరావు, అరుణకుమారి, మేనేజర్ ఉన్నారు.

నేడు ఐలా రాష్ట్ర స్థాయి సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు ఉదయం 10.30 గంటలకు స్థానిక జెడ్పీ సమావేశ మందిరంలో 'న్యాయవ్యవస్థలో సామాజిక ప్రాధాన్యత- ప్రాతినిధ్యం- ఆవశ్యకత' అనే అంశంపై రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి.శాంతకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ అడిషనల్ అడ్వకేట్ జనరల్ యం.సత్యప్రసాద్ మాజరవుతారని, అలాగే ఐలా వ్యవస్థాపక సలహాదారు చింతల శ్రీకాంత్, రిటైర్డ్ జిల్లా జడ్జి డాక్టర్ ఎస్ఎస్ జయరాజు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి న్యాయవాదులు పాల్గొంటారన్నారు.

రోడ్లు అధ్వానం- ప్రయాణం నరకం

ప్రజాశక్తి-ఈపూరు

వినుకొండ-కారంపూడి వెళ్లే ప్రధాన రహదారి ఈపూరు మండలంలోని అంగులూరు, వనికుంట, బొమ్మరాజు పల్లి గ్రామాల సమీపంలో తారు రోడ్డుపై లోతైన గుంతలు పడి ప్రమాదకరంగా మారాయి. వర్షం పడితే వాన నీటితో నిండిపోయే గుంతల్లో పడి వాహన చోదకులు ప్రమాదాల బారిన పడు తున్నారు. దీంతో, అనుక్షణం భయం భయంగా ప్రయాణం చేయాల్సి వస్తోంది. ప్రమాదాలను నివారించే నిమిత్తం స్థానిక పోలీసులు అంగలూరులో గుంతలను కంకర, చిప్స్ తో స్థానిక పోలీసులు రెండుసార్లు తాత్కాలిక మరమ్మతులు చేశారు. అయితే, కొన్నిరోజుల తర్వాత మళ్లీ అదే పరిస్థితి ఏర్పడింది.

కొచ్చర్ల, శ్రీనగర్, వనికుంట గ్రామాల సమీపంలో ఉన్న గుంతలను గ్రామస్తులు మట్టి పోసి పూడ్చారు. ప్రకాశం జిల్లా



బొమ్మరాజు పల్లి వద్ద ఎన్ఎస్పి కుడికాల బ్రిడ్జిపై నిలిచిన నీరు



అంగలూరులోని ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంత

నుండి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు వెళ్లే మార్గం ఇదే కావ డంతో నిత్యం వాహనాల రద్దీ అధికంగా ఉంటోంది. దశాబ్ద కాలం క్రితం వేసిన రోడ్డుపై తారు లేచిపోయి అధ్వానంగా ఉన్నప్పటికీ అధికారులు మరమ్మత్తులు చేపట్టకపోవడంపై వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గుంతలతో ప్రయాణం నరక ప్రాయంగా మారిందని వాహనచోదకులు చెబుతున్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో రోడ్ల అభివృద్ధి ఊసే లేదని ప్రధాన రహదారులతో పాటు పరిసర గ్రామాల అంతర్గత రహదారులు సైతం అధ్వానంగా ఉన్నప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. నూతనంగా అధికారం చేపట్టనున్న టిడిపి, ఏ మేరకు రోడ్ల అభివృద్ధిపై దృష్టి సారిస్తుందో వేచి చూడాలి.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరములు...

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలో సంతగుడిపాడు, రొంపిచర్ల గ్రామ శాఖా గ్రంథాలయాల్లో గత నెల 15 నుండి నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా గ్రంథాలయాధికార్లు కె.వెంకట్రావు, జి.సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకత గురించి వివరించారు. ఖాళీ సమయాల్లో గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం అలవర్చుకోవాలని చెప్పారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అంద జేశారు. శిబిరాలకు హాజరైన ప్రతి విద్యా ర్థికి ప్రోత్సాహక బహుమతులిచ్చారు.



రొంపిచర్లలో..



పెదకూరపాడులో..

ప్రజాశక్తి-గురజాల

గత నెల రోజులుగా స్థానిక గ్రంథాలయంలో జరుగుతున్న వారోత్సవాలు శుక్రవారంతో ముగిసినట్లు గ్రంథాలయాధికారి హిమ భార్గవి తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాస రచన, క్విజ్, డిబేట్, హ్యాండ్ రైటింగ్, పేపర్ క్రాపింగ్, లలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి శాఖ గ్రంథాలయంలో గత నెల 15వ తేదీ నుండి ఈ నెల 7వ తేదీ వరకు నిర్వహించిన సమ్మర్ క్లాసులు శుక్రవారంతో ముగిశాయి. ఈ సమ్మర్ క్లాసులలో పాల్గొన్న పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులకు రిటైర్డ్ ఉపాధ్యాయులు పి.యలమంద రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయం సిబ్బంది వై .రజని, ఎన్.రమణ పాల్గొన్నారు.



గురజాలలో ..

ప్రజాశక్తి -పెదకూరపాడు

విద్యార్థినీవిద్యార్థులకు బహుమతులను పెద కూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు కెవి రమణ అందించారు. గ్రంథాలయ అధికారి వాణి ఆధ్వర్యంలో జరిగింది. శుక్రవారం వేసవి శిక్షణ తరగతుల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన వారికి ఈ బహు మతులు అందజేశారు. మే 15 నుండి జూన్ 7వ తేదీ వరకు శిక్షణ తరగతులు జరిగాయి. తరగతులు ముగింపు సందర్భంగా ఈ కార్య క్రమంలో నిర్వహించారు. కార్య క్రమంలో జిల్లా పరిషత్తు బయాలజీ టీచర్ కాత్సాయిని పాల్గొన్నారు.



సత్తెనపల్లిలో..

బాలుడి ప్రాణాలు కాపాడిన '108'

ప్రజాశక్తి - విజయపురిసౌత్



మాచర్ల మండలంలోని భైరవుని పాడు గ్రామం పవర్ గ్రిడ్ వద్ద గురువారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న ప్రమాదంలో రెండు వాహనాల మీద ఉన్న ముగ్గురు వ్యక్తు లలో ఏడవ మైలు గ్రామానికి చెందిన కుర్ర శ్రీనివాస్ నాయక్, అలాగే తెలంగాణకు చెందిన మరొక వ్యక్తి మృతి చెందారు. అందులో మూడో వ్యక్తిగా ఉన్న బాలుడు ఎస్. ఈశ్వర్ వయస్సు ఎని మిది సంవత్స రాలు నల్గొండ జిల్లా నకరికల్లు తండాకు చెందిన వారిగా గుర్తించారు. బాలుడు గాయాలతో మాటలు లేకుండా స్మృ తప్పి పడి పోయాడు. అతన్ని 108 వాహనంలో ఎక్కించుకొని సమీపం లోని మాచర్ల గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకెళ్తుండగా, పరి స్థితి విషమంగా ఉందని 108 సిబ్బంది జిల్లా మేనేజర్ ఎస్. సుబ్బారావు కు సమాచారం అందించారు. గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకువెళ్లాల్సిందిగా ఆయన ఆదేశించారు. 108 వాహనంలో ఉన్న సిబ్బంది ఈఎంటి దుర్గాప్రసాద్ ప్రథమ చికిత్స చేస్తుండగా రక్తపు వాంతులు కాడంతో పరిస్థితి చాలా విషమించింది. అయినప్పటికీ ప్రథమ చికిత్స ఇచ్చుకుంటూ అదే వాహనంలో పైలట్ గా ఉన్న శివ కృష్ణ , రెండు గంటల పది నిమిషాలకు గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకువెళ్లి చికిత్స అందించి బాలుడి ప్రాణాలు కాపాడారు. బాలుడిని తొందరగా తీసుకురావడం వల్ల అతడి ప్రాణాలు దక్కాయని చికిత్స చేసిన గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యులు 108 సిబ్బందిని ప్రశంసించారు. ఈ విషయం తెలుసుకున్న బాలుడు కుటుంబ సభ్యులు ప్రజలు వారి సేవలను హర్షించారు.

నేడు దేవస్థాన భూములకు కౌలు వేలం

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఎ ముప్పాళ్ళ లో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానము సర్వ హక్కు భుక్తము కలిగిన భూములకు కౌలు హక్కు పొందేందుకు శనివారం బహిరంగవేలం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని కార్యనిర్వహణ అధికారి బండి శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. దేవదాయ చట్టం 30/87 ప్రకారం శనివారం ఉదయం 10 గంటలకు శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ఆవరణలో మూడు సంవత్సరాలకు గాను (2024-27) దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో ఈ బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలోని సర్వేనెంబర్ 345లో 9.60 ఎకరాలు, సర్వేనెంబర్ 310/2 లో 9.40 ఎకరాలు సాగుకు సంబం ధించి వేలంలో పాల్గొనే వారు దేవస్థానం షరతులకు లోబడి ప్లాటుకి రూ.10వేల చొప్పున డిపాజిట్ చెల్లించాలని వివరించారు.

చేనేత కార్మిక సంఘ నాయకుడు రామారావు మృతి

ప్రజాశక్తి-మాచర్ల



మాచర్ల మండలం, కొత్తూరుకి చెందిన నాగార్జున హ్యాండ్లూమ్ కో అపరేటివ్ సొసైటీ పూర్వ అధ్యక్షుడు వంగర రామారావు (67) శుక్రవారం గుండెపోటుతో ఆయన స్వగృహంలో మృతి చెందారు. కొత్తూరు టై అండ్ డై చేనేత వస్త్ర పరిశ్రమకు ఆయన విశేష సేవలు అందించారు. రామారావు మృతిపై జాతీయ టెక్స్‌టైల్, హస్తకళల సంస్థ రాష్ట్ర ఉన్నతాధి కారులు అపర్ణ, సులోచన, గౌతమ్, క్రాఫ్ట్ కౌన్సిల్ రాష్ట్ర చైర్ పర్సన్ రంజన, అపిట్కో, సుధీర్, సర్పంచ్ అచ్చిరెడ్డి, సీనియర్ పాత్రికేయులు పున్నా క్రిష్ణమూర్తి రామారావు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సాను భూతి తెలిపారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో గత నెల 15వ తేదీ నుండి నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం శుక్రవారం ముగిసింది. చివరి రోజు ఆలోచన రేకెత్తించే కథలు చెప్పారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనంలో శిక్షణ ఇచ్చారు. చిత్రలేఖనంలో మెళకువలు అర్థమయ్యేలా వివరించారు. విజ్ఞాన శిబిరం ముగింపు సందర్భంగా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్స్ బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎన్.వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక అరండల్‌పేటలోని జిల్లా గ్రంథాలయంలో గత నెల 15వ తేదీ నుండి నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగిసింది. గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్‌డిఒ బాలగణేషయ్య, గుంటూరు తూర్పు తహశీల్దార్ నగేష్, రిటైర్డ్ ఎంప్లాయ్ టి.ఆర్.రమేష్, డ్యాన్స్ టీచర్ విజయగౌరి, గ్రంథాలయ సంస్థ సీనియర్ అసిస్టెంట్ ఎం.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు. వేసవి విజ్ఞాన శిబిరాల ద్వారా విద్యార్థుల పఠనాశక్తి పెంపుపొందించవచ్చ న్నారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. విజయగౌరి కూచిపూడి నృత్య నిలయం విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కె.చిన్నపరెడ్డి, ఐ.వి.దుర్గారెడ్డి, తాటి విజయ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి : స్థానిక నెహ్రూ నగర్‌లోని శాఖా గ్రంథాలయంలో గత నెల 15 నుంచి ప్రారంభమైన వేసవి విజ్ఞాన శిబిరం శుక్రవారంతో ముగిసింది. చిత్రలేఖనం, కథలు చెప్పటం, రాయటం, పుస్తక పఠనం, క్యారమ్స్, చెస్ వంటి ఇండోర్ గేమ్స్‌లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా విద్యార్థులకు పర్యాయపదాలు, శతక పద్యాలు, డిక్టేషన్‌లో పోటీలు నిర్వహించారు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించినట్లు లైబ్రేరియన్ కె.రమాదేవి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో సద్వినియోగం చేసుకున్నారన్నారు. అలాగే ప్రతి ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు 'చదవటంమంటే మాకిష్టం' పేరిట కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆసక్తి కలిగిన విద్యార్థులు పాల్గొనవచ్చునన్నారు. కార్యక్రమంలో సిబ్బంది లావణ్య, పలువురు పాఠకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పుస్తక పఠనం, కథల చెప్పడం, బొమ్మల గీయడం వంటి కత్యాల ద్వారా విద్యార్థులు తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని హెడ్ కానిస్టేబుల్ ఆర్ రాజేష్ అన్నారు. కొత్తపేట మహిళ బాలల గ్రంథాలయంలో శుక్రువారం నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆనంతరం రాజేష్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఆటపాటలతో పాటు చిన్నారులకు విజ్ఞానాన్ని పెంపొందాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. వేసవిలో సరదా ఆటపాటలతో విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించాలనే ముఖ్య ఉద్దేశంతో సమ్మర్ క్యాంప్ నిర్వహించినట్లు లైబ్రేరియన్ కె.అంజని అన్నారు. శుక్రువారం నిర్వహించిన శిబిరం ఆఖరిరోజు కావడంతో బాలబాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శిబిరానికి హాజరైన విద్యార్థులను అభినందించి బహుమతులు అంద జేశారు. మే 15 నుంచి ప్రారంభమైన వేసవి శిబిరం శుక్రవారంతో ముగిసినట్లు అంజని తెలిపారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ సిహెచ్ శ్రీదేవి, అందె బాలచంద్రమౌళి, పి నాగేంద్రరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


పెదనందిపాడులో

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి గ్రంథాలయంలో శుక్రవారం ఘనంగా ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం జరిగింది. ఈ సందర్భంగా పౌర గ్రంథాలయ శాఖ ఉపసంచాలకులు సిహెచ్ దీక్షితులు మాట్లాడుతూ విద్యార్థులు పెంపొందించుకోవడానికి ఈ నెల రోజు వేసవి విజ్ఞాన శిబిరం ఉపయోగపడిందని. మంగళగిరి గ్రంథాలయ అధికారి ఎన్ ఆరోగ్యం అధ్యక్షత వహించారు. ఈ శిబిరంలో నిర్వహించిన పోటీలలో గెలు పొందిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఎస్ శర్మ, గ్రంథాలయ సిబ్బంది పీ కష్ణ, ఎస్.కె గఫూర్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని మండల విద్యాశాఖ అధికారి జి సాల్మన్ రాజు అన్నారు శుక్రవారం కొల్లిపర శివారు బుద్ధి బండి వారి పాలెం శాఖ గ్రంథాలయంలో 23 రోజుల విద్యార్థుల వేసవి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ శిక్షణా తరగతులలో విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్ ఇంగ్లీష్ జనరల్ నాలెడ్జ్ అంశాల్లో శిక్షణ ఇచ్చినట్లు గ్రంథాలయ శాఖ అధికారి బి సుబ్బారావు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక భీమవరపు సీతారాంరెడ్డి పి రమేష్ ఝాన్సీ లత జోనల్ అంజిరెడ్డి స్రవంతి గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు

పుస్తక పఠనం వలన మానసిక ఉల్లాసం కలుగుతుందని, విషయ పరిజ్ఞానం పెరుగుతుందని ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, గ్రంథాలయ పుస్తక పఠనం వలన ప్రపంచ జ్ఞానం కలుగుతుందని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు. శాఖ గ్రంథాలయం, పెదనందిపాడులో గత 25 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా శుక్రవారం గ్రంథాలయ నిర్వహకురాలు పి సుభాషిని అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశంలో విశ్రాంత ఉపాధ్యాయులు గుగ్గిలం సాయిబాబు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందిన గ్రంథాలయ ప్రాధాన్యతను మరువకూడదని, గ్రంథాలయ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తు ఎరగాలని కోరారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వహకురాలు పి సుభాషిని మాట్లాడుతూ నీతి కథలు, కథనాలు, నీతి పద్యాలు, చిత్రలేఖనం వంటి సజనాత్మక కత్యాలు నిర్వహించడం వలన విద్యార్థులలో నైతిక విలువలు పెరుగుతాయని, సజనాత్మకత నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గేరా మంజుల, మద్దిరాల బుజ్జి, గేరా రామస్వామి, ఆనందరావు, సుబ్బారావు పాల్గొన్నారు.


గుంటూరు ప్రాంతీయ గ్రంథాలయంలో శిబిరానికి హాజరైన విద్యార్థులు


గుంటూరు జిల్లా గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులతో అతిథులు


తెనాలిలో బహుమతులు అందుకున్న విద్యార్థులతో రమాదేవి


మంగళగిరి గ్రంథాలయంలో ముగింపు కార్యక్రమం


కొల్లిపరలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఇఒ


తెనాలి కొత్తపేట లైబ్రరీలో బహుమతులు అందజేస్తున్న లైబ్రేరియన్

డై హార్డ్‌డైస్ ఫ్యాక్టరీపై పిడుగు

ప్రజాశక్తి-గుంటూరు :డోకిపర్రు, అమీనాబాద్ గ్రామాల పరిధిలోని డై హార్డ్ డైస్ ఫ్యాక్టరీపై శుక్రవారం మధ్యాహ్నం రెండు, రెండున్నర గంటల మధ్య పెద్ద శబ్దం చేస్తూ పిడుగు పడింది. సిబ్బంది అందరూ ఒక్కసారిగా ఉలిక్కిపడి ఏమిటని చూడగా పెద్ద నిప్పు కండిగలతో ఉండటం గమనించారు. పిడుగు పడిందని వారు నిర్ధారించుకున్నారు. ఆ శబ్దాలకు ఒక్కసారిగా ఫ్యాక్టరీ మొత్తం స్తంభించి కార్యకలాపాలన్నీ ఆగిపోవడం వలన ఆస్తి నష్టం ఏ మేరకు జరిగిందనేది ప్రస్తుతానికి తెలియ రాలేదు. పిడుగుపాటు వల్ల యంత్రములు విద్యుత్ ఘాతానికి లోనై స్తంభించిపోయాయి.

కూటమి గెలుపులో బీసీలే కీలకం

ప్రజాశక్తి - మంగళగిరి :ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందనే ఎన్డీఏ కూటమికి బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ఇచ్చి కూటమి గెలుపులో భాగస్వామ్యం చేసిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు అన్నారు. శుక్రవారం మంగళగిరిలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి గెలుపు పై 140 కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు 20 బీసీ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు నిర్వహించారు. పారేపల్లి మహేష్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కేసన శంకర్రావు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలన లాగానే తమ పాలను కూడా ఉంటుందని జగన్ నమ్మబలికితే బీసీలు ఓట్లు వేస్తే తను అధికారంలోకి వచ్చాడని అధికారంలోకి వచ్చిన తర్వాత నమ్మి వైసీపీకి ఓటు వేసిన బీసీలను నట్టేట ముంచాడని ఆయన ఆరోపించారు. బీసీలు సంఘటితంగా ఏర్పడి తమ ఓట్లతోనే కూటమికి భారీ మెజార్టీ లభించిందని ఇది బీసీల విజయంగా అతను భావిస్తున్నామని కేశన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కన్నా మాస్టర్, ఉడత శ్రీనివాసరావు, తిరువీధుల కిరణ్, కాగితాల స్వాతి గౌడ్, అన్నవరపు నాగమల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.





ఇసుక లారీ పట్టివేత

ప్రజాశక్తి-తాడేపల్లి : శుక్రవారం తెల్లవారు జామున గొడవర్రు వైపు నుంచి విజయవాడ వైపు వెళ్తున్న 25 టన్నుల అక్రమ ఇసుక రవాణా టిప్పర్‌ను (ఎపి 37 ఎకె 4792) మంగళగిరి సబ్ఇన్‌స్పెక్టర్ ప్రసన్నలక్ష్మి, సిబ్బంది మణిపాల్ ఆసుపత్రి వద్ద అదుపులోకి తీసుకున్నారు. టిప్పర్‌ను తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ యనముల కోటేశ్వం రావును అదుపులోకి తీసుకున్నారు.

నేటి నుండి రాష్ట్ర స్థాయి నాటికల పోటీలు

ప్రజాశక్తి - పొన్నూరు : పొన్నూరు కళాపరిషత్ ఆధ్వర్యంలో ప్రముఖ రంగస్థలం నటుడు నటరాజు కుప్పిలి వెంకటేశ్వరరావు శతజయంతి సందర్భంగా ఈనెల 8 నుండి 10 తేదీ వరకు 23వ ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటికల పోటీలు డాక్టర్ నన్నపనేని జ్ఞానేంద్రనాథ్ కళావేదిక నిడుబ్రోలు జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహిస్తున్నట్లు పొన్నూరు కళాపరిషత్ అధ్యక్షులు ఎస్. ఆంజనేయులు నాయుడు, కార్యదర్శి సిహెచ్ వి. రామ కృష్ణారావు శుక్రవారం తెలిపారు. 8 వ తేదీ రాత్రి 7 గంటలకు నటరాజ పూజతో నాటికల పోటీలు ప్రారంభమవుతాయని వారు తెలిపారు. తొలిరోజు గుంటూరు వారి "ఇంద్రప్రస్థం" నాటిక, కొలకలూరి వారి "కౌసల్య సుప్రజా రామ"నాటిక 'సత్యహరి చంద్ర కాటిసీను పద్యాలాపన" విశాఖపట్నం వారి "నిశ్శబ్దమా నీ ఖరీదు ఎంత" అనే నాటిక ప్రదర్శనలు జరుగుతాయి. 9 న హైదరాబాదు వారి "రైతే రాజు" నాటిక, చిరంజీవి రేటూరి తరణి, చల్లా దేవాంషి నాయుడు హైదరాబాద్ వారిచే శాస్త్రీయ నృత్యం ప్రదర్శన, విజయవాడ వారి 'బంధం' నాటిక, జానపద నత్య ప్రదర్శన, చిలక లూరిపేట వారి "ఏడనున్నాడో! ఎక్కడున్నాడో" అనే నాటికలు ప్రదర్శిస్తారు. 10 వ తేదీ గుంటూరు వారి" నాలోన నీవే" నాటిక, డి వి ఎస్ ఎం చారిటబుల్ ట్రస్ట్ విద్యార్థులచే "అభ్యుదయ గీతాలు" నటరాజు కుప్పిలి వెంకటేశ్వరరావు శతజయంతి స్మారక సంచిక ఆవిష్కరణ జరుగుతుంది. 'క్షేత్రం' నాటిక ప్రత్యేక ప్రదర్శన నిర్వహిస్తారని నిర్వాహకులు తెలియజేశారు.



మారణహోమాన్ని ఆపేయాలి

ప్రజాశక్తి-గుంటూరు : కేంద్ర ప్రభుత్వం, చత్తీస్‌గఢ్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ ఏడాది మొదటి నుండి ఒకవైపు శాంతి చర్చలు అంటూనే మరోవైపు ఆదివాసులను శవాలుగా మారుస్తూ గుర్తించటానికి వీలుకాని విధంగా చిత్రహింసలకు గురి చేయటాన్ని నిరశిస్తూ ఉద్యమించాల్సిన అవసరం ఉందని పౌర హక్కుల సంఘం తెలంగాణ అధ్యక్షులు సోగడం లక్ష్మణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో సివిల్ లిబర్టీ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో 'దండకారణ్యంలో మారణకాండ, ఆపరేషన్, కార్పొరేట్ హిందుత్వ ఫాసిజం' అంశంపై సదస్సు నిర్వహించారు. సోగడం లక్ష్మణ మాట్లాడుతూ సామ్రాజ్యవాదుల, కార్పొరేట్ల పెట్టుబడుల కోసమే ఆదివాసి ప్రాంతాలను సాయుధ భద్రత దళాలతో నింపేసి, సైనిక ప్రాంతాలుగా మార్చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 2023 సంవత్సరంలో చత్తీస్‌గడ్‌లో పోలీస్ ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు చనిపోతే ఈ సంవత్సరం నాలుగు నెలల కాలంలోనే 115 మంది మావోయిస్టులను కాల్చి చంపారన్నారని, 400 మందిని అరెస్ట్ చేసి జైలుకు పంపామని రాష్ట్ర పోలీస్ అధికారులు పేర్కొన్నారన్నారు. పౌర హక్కుల సంఘం తెలంగాణ కార్యదర్శి ఎన్.నారాయణ, ఏపీ ప్రధాన కార్యదర్శి చిలుక చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని, చత్తీస్ గడ్ ఆదివాసీల హత్యాకాండపై మావోయిస్టుల బూటకపు ఎన్‌కౌంటర్‌పై సుప్రీంకోర్టు జడ్జిచే న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేశారు.కార్యక్రమానికి వి.చిట్టిబాబు అధ్యక్షత వహించగా, విరసం రాష్ట్ర అధ్యక్షులు అరసవల్లి, ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సి, ఎస్టి జనరల్ సెక్రటరీగా ప్రకాష్



ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్ర ఎస్సి, ఎస్టి హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర జనరల్ సెక్రటరీగా తాడేపల్లికి చెందిన ముదిగొండ ప్రకాష్‌ను నియమించారు. ఆ మేరకు ఎస్సి, ఎస్టి హక్కుల పరిరక్షణ మండలి అధ్యక్షులు బుల్లా రాజారావు నియామక పత్రాన్ని శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ రాజారావుకు ధన్యవాదాలు తెలిపారు.

జిడిసిసిబి చైర్మన్ పదవికి రాము రాజీనామా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి



గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము) గురువారం తన పదవికి రాజీనామా చేశారు. సహకార సంఘా లకు ఎన్నికలు జరగపో వడంతో నామినేటెడ్‌పద్ధతిలో సీతారామా ంజనేయులు 2019 డిసెంబరు 4న చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. మొత్తం 4 సంవత్సరాల 6 నెలల పాటు పదవిలో కొనసాగారు. మొదట రూ.2వేల కోట్ల టర్నోవర్ లో ఉన్న బ్యాంక్ ను రూ.6 వేల కోట్ల తీసుకువచ్చామని రాము తెలిపారు. సుమారు 2 లక్షల కొత్త ఎకౌంట్లు బ్యాంకుకు వచ్చాయన్నారు. డిపాజిట్లు కూడా పెద్ద మొత్తంలో పెరిగాయన్నారు. ఫలితంగా బ్యాంకు ను లాభాల బాటలో నడిపించామని ఆయన తెలిపారు. గత నాలుగు ఏళ్లుగా తన హయంలో బ్యాంకు అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేశానని తెలిపారు. తనకు సహకరించిన పాలకమండలి సభ్యులు, బ్యాంక్ అధికారులు, సిబ్బంది, ఖాతాదారులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆలపాటిని అభినందించిన సురేష్ కుమార్

ప్రజాశక్తి - తెనాలి



ఆలపాటితో సురేష్ కుమార్, నాగరాజు

ఆంధ్రా ప్యారిస్‌లో కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ గెలుపులో కీలకంగా వ్యవహరించిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కత్తెర సురేష్ కుమార్ అభినందించారు. ఎన్నికల అనంతరం విదేశాలకు వెళ్లిన ఆలపాటి శుక్రవారం తిరిగి వచ్చారు. కొత్తపేటలోని పార్టీ కార్యాలయంలో ఆలపాటిని కలిసిన సురేష్ కుమార్ మాట్లాడుతూ తెనాలిలో భారీ మెజారిటీ సాధించడంలో ఆలపాటి ఎంతో క్రియాశీలకంగా వ్యవహరించారని, అలాగే ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కూడా అలుపెరుగని పోరాటం చేశారన్నారు. టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు సమిష్టిగా ఎంతో బాధ్యతతో పనిచేశారని ఆయన కితాబిచ్చారు. ఆయన వెంట మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు సేవారత్న సుద్ధపల్లి నాగరాజు ఉన్నారు.

నిరుద్యోగ యువతకు శిక్షణకు ధరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా గుంటూరు కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ డిఎల్‌టిసి, ఐటిఐ కాలేజిలో ఈనెల 15 నుండి ఫిట్టర్ హెల్పర్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్, ఆటోమొబైల్ వాషర్ కోర్సులను ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ సాయివరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ఈ శిక్షణా కేంద్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో శిక్షణ ఇచ్చామని, తర్వాత డిమాడ్ ఉన్న ఫిట్టర్ హెల్పర్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్, ఆటోమొబైల్ వాషర్ కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. మూడు నెలలపాటు యువతకు ఉచితంగా శిక్షణ కల్పించి, వారికి స్థానికంగా, ఇతర రాష్ట్రాల్లో ఉన్న పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించటం జరుగుతుందన్నారు. ఇందు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్హత 10వ తరగతి అని తెలిపారు. ఇతర వివరాల కోసం నేరుగా కాలేజిలోగానీ, లేదా 8074607278, 8333973929 నంబరులో సంప్రదించాలన్నారు.

కాంట్రాక్టు నర్సులను రెగ్యులర్ చెయ్యాలి

ప్రజాశక్తి-గుంటూరు

దశాబ్ద కాలంపైగా వైద్యశాఖలో కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న స్టాఫ్‌నర్సుల జీవితాలు నూతన ప్రభుత్వంలోనైనా మారాలని ఆంధ్రప్రదేశ్ నర్సస్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ స్వచ్ఛంద ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అఖండ మెజారిటీతో గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్న నారా చంద్రబాబు నాయుడుకి, కొణిదెల పవన్ కళ్యాణ్‌కి అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వం ఉద్యోగులను పెట్టిన ఇబ్బందులే ఓట్ల రూపంలో ప్రజలు ప్రజా తీర్పునిచ్చారని, ప్రస్తుతం ఏర్పాటు కాబోతున్న ప్రభుత్వం కాంట్రాక్టు నర్సింగ్ ఉద్యోగుల పట్ల సానుభూతితో వ్యవహరించి సమస్యల పరిష్కారానికి కషి చేయాలని కోరారు. ఎన్నికలకు ముందు నారా లోకేష్ దష్టికి కాంట్రాక్టు నర్సింగ్ అధికారుల సమస్యలను తీసుకెళ్లగా తమ ప్రభుత్వం రాగానే నర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారన్నారు. దశాబ్ద కాలంగా పరిష్కారం కాని సమస్యలను ఈ ప్రభుత్వ నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా డిఎంఇ, వైద్య విధాన పరిషత్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్, జాతీయ ఆరోగ్య మిషన్ కింద దాదాపు 11,500 మంది నర్సింగ్ స్టాఫ్ విధులు నిర్వహిస్తున్నారని వారందరిని రెగ్యులర్ చేయాలని కోరారు.

రాజధానిలో కంప తొలగింపు పనులు ప్రారంభం

ప్రజాశక్తి - తుళ్లూరు





రాజధాని ప్రాంతంలో పిచ్చి కంపను తొలగిస్తున్న పొక్లెయినర్

ఐదేళ్లుగా పిచ్చి మొక్కలు, కంపతో అడవిని తలపిస్తున్న రాజధాని అమరావతి లో పిచ్చిమొక్కలు, కంప తొలగించే పనులు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఐదేళ్లుగా పిచ్చిమొక్కలు, కంప పెరిగి అమరావతి ప్రాంతం అడవిని తలపిస్తోంది. వైసిపి ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణ పనులను నిలిపి వేయడంతో అభివద్ధి కుంటు పడింది. రైతుల ప్లాట్లలో,సీడ్ యాక్సెస్, కనెక్టివిటీ రహదారుల పక్కన కంప చెట్లు పెరిగి పోయాయి.రాయపూడి లోని ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు భవన సముదాయాల ముందు నుంచి హైకోర్టుకు వెళ్లే రహదారి పక్కన పిచ్చి కంప పెరిగి రోడ్డు మీదకు వచ్చి ఇబ్బందికరంగా మారింది. రాజధానిలో 12 కనెక్టివిటీ రోడ్లు పక్కన పిచ్చికంప పెరిగి దర్శన మిస్తోంది. కూటమి గెలిచి అధికారం చేపట్టనుండడంతో సి ఆర్ డి ఎ అధికారుల్లో చలనం మొదలైంది. ఉద్దండ రాయునిపాలెంలో ప్రధాని మోడీ అమరావతి రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శిలాఫలకం, పరిసర ప్రాంతాలలో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు, కంపను సి ఆర్ డి ఎ అధికారులు తొలగించే పనులు రెండు రోజుల పాటు జరిగాయి. పారిశుధ్య కార్మికులు అక్కడ పిచ్చి చెట్లు, కంపను తొలగించి శుభ్రం చేశారు. దీంతో పాటు రాజధానిలో రహ దారులకు ఇరుపక్కల ఉన్న కంపను కూడా జెసిబిలతో తొలగించే కార్యక్రమానికి సి ఆర్ డి ఎ అధికారులు శ్రీకారం చుట్టారు.

పవర్‌లిఫ్టింగ్‌లో చలమయ్య కాలేజి విద్యార్థినికి గోల్డ్‌మెడల్

ప్రజాశక్తి-గుంటూరు



విద్యార్థిని నాగలక్ష్మిని అభినందిస్తున్న సెక్రెటరీ తదితరులు

స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలయ్య డిగ్రీ కాలేజి విద్యార్థిని గత నెల 29వ తేదీన పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ మంగళగిరిలో నిర్వహించిన ఏపీ స్టేట్ జూనియర్ ఉమెన్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి, గోల్డ్‌మెడల్ సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు తెలిపారు. 76 కెజిల విభాగంలో 365 కెజిల బరువు ఎత్తి టి.నాగలక్ష్మి బంగారు పతకం సాధించిందని అంతేకాక ఈనెల 16 నుండి పంజాబ్‌లోని పటియాలాలో జరిగే జూనియర్ నేషనల్స్ పోటీకి ఎంపికైందన్నారు. సందర్భంగా శుక్రవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని నాగలక్ష్మి, కోచ్ యండి.కమ్రుద్దిన్‌ను కళాశాల కార్యదర్శి కర్పూరపు రామకృష్ణప్రభు, కమిటీ సభ్యులు సూర్యనారాయణ, ప్రిన్సిపాల్ యం.శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ జయప్రకాష్, ఎన్ఎస్ఎస్ అధికారి ఎ.శ్రీధర్ పాల్గొన్నారు.

మలేరియా నివారణపై అవగాహనకు ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు



ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ

మలేరియా నివారణ మాసోత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎల్‌బి నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ మలేరియా వ్యాధి దోమల వల్ల ఒకరి నుండి ఒకరికి వ్యాపిస్తుందని, పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని అన్నారు. దోమల నివారణ చర్యలైన, ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని, నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మన పరిసరాలలో ఉన్న టీకప్పులు, రోళ్లు, పాత టైర్లలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని, సాయంత్రం వేపాకు పొగ వేయటం, పూర్తిగా కప్పి ఉన్న వస్త్రాలను ధరించటం, సాయంత్రం 5 గంటల కల్లా తలుపులు కిటికీలు మూసివేయాలని, దోమతెరలు తప్పనిసరిగా వాడటం వంటి చర్యల ద్వారా దోమలను పూర్తిగా నివారించు కోవచ్చని తెలియజేశారు. అనంతరము మలేరియా నివారణ మాసోత్సవంపై అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభి ంచారు. ఈ ర్యాలీ దోమల నివారణ చర్యలపై నినా దాలు ఇచ్చుకుంటూ పట్టణ ఆరోగ్య కేంద్రం నుండి మణి హోటల్ సెంటర్ మీదుగా పాత గుంటూరు వీధులలో కొనసా గుతూ ప్రజలకు మలేరియా నివా రణపై అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో ఎన్‌సిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్.ఏ. శ్రావణ్‌బాబు, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి, డాక్టర్ కె.వి.సుబ్బరాజు, వైద్యాధికారి డాక్టర్ ఎం.డి నూర్ బాషా, జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయణం, అసిస్టెంట్ మలేరియా అధికారి ప్రభాకర్‌రెడ్డిచ హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలను దెబ్బకొట్టిన జగన్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



మాట్లాడుతున్న బొబ్బిలి రామారావు

ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పేద వర్గాలకు ఉపాధిని దెబ్బతీసిన సిఎం జగన్‌కు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బొబ్బిలి రామారావు తెలిపారు. జిల్లా పార్టీ శుక్రవారం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇసుక అందుబాటులో లేకుండా చేసి భవననిర్మాణ కార్మికులకు పనులు లేకుండా చేశారని దుయ్యబట్టారు. ఏడాదికి ఒకటో రెండో పథకాలు ఇస్తే ప్రజలు తనకు బానిసలుగా పడి ఉంటారని జగన్ అనుకున్నారని కానీ వాస్తవ పరిస్థితులు ప్రజలు అర్థం చేసుకుని నిజమైన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టే టిడిపికి ప్రజలు కట్టం కట్టారన్నారు. రాజధానిని నిర్వీర్యం చేయడం వల్ల రాష్ట్రంలో నిర్మాణం రంగం మొత్తం దెబ్బతిని వేలాదిమంది ఉపాధి కోల్పోయారని ఆయన చెప్పారు. నిత్యం పేదల గురించి మాట్లాడే జగన్ నేరుగా వారి ఉపాధిని దెబ్బతీయడం వల్లే ఇంత వ్యతిరేకత వచ్చిందని తెలుసుకోవాలన్నారు. వైసిపి ఎమ్మెల్యేలు, మంత్రులు మాట్లాడిన బూతులు మాట్లాడితే జగన్ ప్రోత్సహించారని అన్నారు. వైసిపి హయంలో జరిగిన దాడులు, దౌర్జన్యాలు, హత్యల గురించి రెండు రోజుల్లోనే మర్చిపోయి టిడిపి దాడులు చేస్తుందంటూ మాజీ మంత్రి పేర్ని నాని గవర్నర్ కి ఫిర్యాదు చేయడం హాస్యాస్పదమన్నారు. సమావేశంలో టిడిపి జిల్లా నాయకులు వల్లంశెట్టి వీరయ్య, ఘంటసాల సోమశేఖర్, వీరిశెట్టి జగన్ మోహన్‌రావు పాల్గొన్నారు.